# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం


ఎదులాపురం : ప్రచారం చేస్తున్న వార్డు ఇన్‌చార్జి గంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ

ఎదులాపురం, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు, వార్డు ఇన్‌చార్జి యూనిస్ అక్బానీ అన్నారు. బుధవారం పట్టణంలోని 26, 27 వార్డుల్లోని కొలిపూర, తిర్పెల్లి, బడకమోహల్లాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు స్వరూపరాణి, వార్డు ఇన్‌చార్జిలు బాదం గంగన్న, సుధాకర్‌దేశ్‌పాండే, సంతోష్, మాజీ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, కరుణ, సృజన్, ఫిరోజ్, షాహర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికే ఓటు వేయండి

అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని వార్డు కౌన్సిలర్ భరత్ కుమార్ అన్నారు. దోబీకాలనీ, రాంమందిర్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరేందర్, వార్డు అధ్యక్షుడు అనిల్ కాంబ్లే, కార్తీక్, అశోక్, మింటు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలిస్తే రూ.5016 ఆసరా పింఛన్


ఎదులాపురం : కొలిపూరలో ర్యాలీగా ప్రచారం చేస్తున్న వార్డు ఇన్‌చార్జి

కేసీఆర్ సీఎంగా, ఎమ్మెల్యేగా జోగు రామన్న గెలిస్తేనే ఆసరా పింఛన్ రూ.2016 నుంచి రూ.3016కు పెరుగుతుందని ఇది క్రమంగా ఐదు సంవత్సరాలలో రూ.5016కు పెరుగుతుందని వార్డు ఇన్‌చార్జి బీ గంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ అన్నారు. ఖానాపూర్‌గల్లి, సోనర్‌గల్లి, బొక్కలగూడలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మోబిన్, ఫైజుల్లా, పర్వేజ్, అయూబ్ పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో..

ఎదులాపురం, నవంబర్ 22 : జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సతీమణి జోగు రామ, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతితో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, నాయకులు మోర ఆశన్న, చిన్నయ్య, విమల, సరిత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డు పరిధిలో..

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 22: పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో బుధవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. వార్డు పరిధిలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మిషు, దాసరి రమేశ్, రంగినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జైనథ్ మండలంలో..


జైనథ్ : ఆనంద్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్, నవంబర్ 22: మండలంలోని ఆనంద్‌పూర్, జైనథ్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు ఓటువేసి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవన్న, రాధిక, సాయినాథ్, నాయకులు గడ్డం జగదీశ్ రెడ్డి, గణేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 22 : ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ఎన్నికల సమయంలో వారు చెప్పే మాటలను ప్రజలు నమ్మిమోస పోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని రణదివేనగర్‌లో, భాగ్యనగర్, క్రాంతి నగర్, తిలక్‌నగర్‌లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేకు పట్టణ వాసులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ నాయకుడైన బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. బండి సంజయ్ సైతం బీసీల సంక్షేమం గురించి ప్రచారాల్లో వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాల అసమర్థ పాలనతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దూరం చేయడానికి అనేక బృహత్తర పథకాలు అమలు చేశామని ,వాటిని దిగ్విజయంగా అమలు చేయడంతోనే ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకులు మంచికట్ల ఆశమ్మ, వార్డు కౌన్సిలర్లు కొండ మీనాగణేశ్, అశోక్ స్వామి, సంద నర్సింగ్, కోవ రవి, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

## చేరికల జోష్

ఆదిలాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, 600 మంది కార్యకర్తలు, పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో జోగు రామన్న వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి సంతోష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు అశాంత్, నాయకులు గేడాం రాము, లీలావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకులు భగత్ సంగీత, వందన తమ అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. కాంగ్రెస్, బీజేపీలో నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. నియోజకవర్గంలో వేలాది మంది గులాబీ పార్టీలో చేరారని పార్టీ విజయానికి వారు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌లో మహిళలకు సరైన గౌరవం లేదని బీఆర్ఎస్‌లో చేరిన మహిళా నాయకురాళ్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన వారికి నాయకులు పట్టించుకోరని, అవసరాలకు వినియోగించుకొని పక్కన పెడుతారని బీజేపీ యువమోర్చా నాయకుడు సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, నాయకులు అలాల అజయ్, దుర్గం శేఖర్, బుట్టి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జోగు రామన్నకే మద్దతు


ఎమ్మెల్యే అభ్యర్థిని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు దుర్గం శేఖర్

ఎదులాపురం, నవంబర్ 22 : ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు నేతకానీ మహర్ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం శేఖర్ స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సంఘం నాయకులు జాడి రాజారెడ్డి, దుర్గి నారాయణతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సర్పె సొంబాయి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ నాయకులతో చర్చించి ఎమ్మెల్యేగా జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## రజక, నాయీ బ్రాహ్మణుల మద్దతు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 22: సీఎం కేసీఆర్‌తోనే రజక, నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమైందని, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాత జోగు రామన్నకు రజక, నాయీ బ్రాహ్మణ కులాల మద్దతు ప్రకటిస్తున్నామని రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎల్లల దత్తాత్రేయ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వృత్తి చేసుకునే ప్రతి రజక నాయీ బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, రజక నాయీ బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్యకు రూ.20 లక్షల ఆర్థిక సాయం, 214 బీసీ గురుకులాలు, బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం, వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్న కేసీఆర్‌కు తమ మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ జిల్లా గౌరవాధ్యక్షుడు అజయ్‌కుమార్, ధోబి కాలనీ కౌన్సిలర్ భరత్, నాయీ బ్రాహ్మణ కాలనీ యువ కౌన్సిలర్ ఎల్మల్ వార్ రాంకుమార్, మాజీ ఎంపీటీసీ శతల నరేందర్, రాకేశ్, హరీశ్,శ్రీనివాస్, ఎడిపెల్లి సందీప్, రజక, నాయీ బ్రాహ్మణ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

నార్నూర్, నవంబర్ 22 : ఆసిఫాబాద్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని పార్టీ నాయకుడు జాదవ్ ప్రకాశ్ అన్నారు. బుధవారం మండలంలోని నాగల్‌కొండ గోండుగూడ, మరపగూడ, దేవ్‌పటార్, ఇలియాస్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, జాదవ్ పరమేశ్వర్, జాదవ్ ఉత్తమ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ సెక్రటరీగా జాడి రాజారెడ్డి

ఎదులాపురం, నవంబర్ 22 : బీఆర్ఎస్ జిల్లా జాయింట్ సెక్రటరీగా జాడి రాజారెడ్డిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న ప్రకటించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకులు బుట్టి శివకుమార్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## దశల వారీగా డిమాండ్లను పరిష్కరిస్తాం

ఎదులాపురం, నవంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే మాలీ కులస్తుల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాలీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. 22 సంవత్సరాలుగా మాలీ కులస్తులు ఎస్టీ హోదా కోసం పోరాడుతున్నారని తెలిపారు. అసెంబ్లీలో మాలీల ఎస్టీ హోదా బిల్లు విషయంలో తాను సీఎం కేసీఆర్‌తో మాట్లాడిస్తామన్నారు. కార్యక్రమంలో మాలీ సంఘం నేతలు ధనుంజయ్, సోనులే కిషన్, దారెట్ల జనార్దన్, విలాస్, రాంకిషన్, మురళీధర్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో వీడియోకాన్ఫరెన్స్

ఎదులాపురం, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ వ్యాస్, తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచారా స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ ,ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు అంశాలపై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4లక్షల 48 వేల 374 మంది ఓటర్లతో ఇప్పటి వరకు 4లక్షల 23వేల 981 మందికి సమాచార స్లిప్పులు అందించామని, మిగిలిన వారికి త్వరగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బుగుప్తా, శ్యామలాదేవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.